SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

బీసీలు ఐక్యంగా ఉంటే రాష్ట్ర భవిష్యత్ శాసించేది వారే

* రాజకీయ చైతన్యంతో... ఒకరిని ప్రాధేయపడే పరిస్థితి మార్చండి
*కులానికో పదవి... రూ. 75 వేల జీతం ఇచ్చి నోరు మూయిస్తున్నారు
* కులంలో కొంతమంది చెంచాలు... కుల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు
* బీసీల్లో ఐక్యత లోపిస్తే కొంతమంది వ్యక్తుల సమూహానికి లొంగాలి
* తూర్పు కాపుల సమస్యల పరిష్కారానికి జనసేన అండగా ఉంటుంది
* ముఖ్యమంత్రి అజ్ఞానంతో మాట్లాడుతున్నారు
* మంగళగిరిలో తూర్పు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: కులాలను వాడుకొని నాయకులు ఎదుగుతున్నారు తప్ప... కులాలు మాత్రం వెనకబడిపోతున్నాయని, ప్రతి కులంలోనూ ఈ సమస్య ఉందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. సంఖ్యా బలం లేని కులాలు ఎంత ఐక్యతగా ఉంటాయో... సంఖ్యా బలం ఉన్న కులాలు కూడా అంతే ఐక్యతతో ఉంటే భవిష్యత్తులో రాష్ట్రం వారి చేతిలో ఉంటుందని అన్నారు. బీసీ కులాలకు ఒకొక్క దానికి ఒక్కో కార్పొరేషన్ పెట్టి కులానికో పదవి, రూ. 75 వేలు జీతం పడేస్తే కులం మొత్తం మారు మాట్లాడకుండా ఉంటుందన్న భావన మారాలని, హక్కుల కోసం దేహీ అనే పరిస్థితి నుంచి హక్కులు సాధించుకునే పరిస్థితికి బీసీలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "కులం, మతం, ప్రాంతాలను ఉద్దేశించి మాట్లాడాలంటే ఏ రాజకీయ పార్టీకైనా కొద్దిగా ఇబ్బందికరమైన పరిస్థితి. ఒక మాట అటు ఇటు మాట్లాడితే ఇంకొకరిని బాధపెట్టినట్టు అయిపోతుంది. చిన్ననాటి నుంచి మానవత్వాన్ని ఇష్టపడ్డాను, కులాన్ని వేరే కోణం నుంచి చూస్తాను. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఏ నాయకుడికైనా కులం, మతం, ప్రాంతం అనే విషయాలు భయపడకుండా మాట్లాడాల్సిన అవసరం ఉంది. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను కాబట్టి సామాజిక రుగ్మతలను సోషల్ డాక్టర్ మాదిరి చూస్తాను.

★ వైసీపీ నాయకులు ఏం చేశారు?

ఉత్తరాంధ్రలో అత్యధిక జనాభా ఉన్న సామాజిక వర్గాల్లో తూర్పు కాపు ఒకటి. ఉత్తరాంధ్ర వలస కూలీల్లో ఎక్కువ మంది వాళ్లే ఉంటారు. ఒక ఎం.పి., ఒక మంత్రి, ఐదుగురు ఎమ్మెల్యేలు ఆ సామాజిక వర్గం నుంచి చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 46 లక్షల మంది సంఖ్యాబలం ఉండి కూడా సమస్యలు తీర్చండి అని ప్రాధేయపడటం బాధాకరం.

★ అప్పీల్ చేయగలను

ఉమ్మడి రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న 26 కులాలను తెలంగాణలో తీసేశారు. తీసేసిన రెండు నెలలకు తూర్పు కాపులు నా దగ్గరకు వచ్చారు. మాకు అన్యాయం జరిగిందని చెప్పారు. ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో తీసేశారు. అధికారం చేతిలో ఉంటే ఎంతో కొంత చేయగలం. అది లేనప్పుడు కేవలం అప్పీల్ మాత్రమే చేయగలను. వైసీపీ నాయకులకు మీరు మద్దతు పలికారు. లేకపోతే అంత మెజారిటీ వచ్చేది కాదు. తూర్పు కాపులు ఒక బలమైన ఓటు శాతం వేశారు. వీరు తెలంగాణలో 26 కులాలను బీసీల్లో ఉంచమని కూడా చెప్పలేదు. ఉత్తరాంధ్రలో తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయడం లేదు. లంచం ఇస్తే తప్ప ఓబీసీ సర్టిఫికేట్ రాని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితి మారాలంటే... బీసీ కులాల నుంచి నాయకత్వం పెరగాలి. అలా కాకుండా కొంతమందికే పట్టం కడతాం అంటే....ఇంకా ఇబ్బందికర పరిస్థితులు భవిష్యత్తులో ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలని కోరుకుంటున్నాను. దేశ భావన, రాష్ట్ర భావన పెట్టుకోకపోయినా కనీసం కుల భావన అయినా పెట్టుకోండి. అలా అయినా కులం వృద్ధిలోకి వస్తుంది. కులంలోని వ్యక్తులు బాగుపడతారు. ప్రతి కులంలో కొందరు ఉంటారు.. కాన్షీరాం గారి భాషలో చెప్పాలంటే చెంచాలు. స్వలాభం కోసం కుల ప్రయోజనాలను పణంగా పెడతారు. 2024 ఎన్నికల తరువాత ఇలాంటి మీటింగ్స్ మళ్లీ జరగకూడదు. ఎలాంటి మీటింగ్స్ జరగాలంటే ఫలానా శ్రీ కురిటి సత్యం నాయుడు అనే రంగస్థల కళాకారుడికి ఫలానా అవార్డు ఇవ్వాలి అనే చర్చించుకునే స్థితిలో మీటింగ్స్ జరగాలి. అలాంటి పరిస్థితుల్లో తూర్పుకాపులను చూడాలి. వాళ్ల మాటలు వినకపోతే బెదిరిస్తారు. కేసులు పెడతారు. చంపేస్తామని అంటారు. ఇప్పుడు పోరాడకపోతే జీవితాంతం వాళ్ల మోచేతి నీళ్లు తాగుతూ బతకాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. కలిసి కట్టుగా ఒక నిర్ణయం తీసుకోండి. కుల ప్రయోజనాలను కాపాడే నాయకులను ముందుకు నిలబెట్టండి. వాళ్లకు డబ్బు లేకపోయినా ఫర్వాలేదు. సమస్యలపై నిలబడే సత్తా ఉండే నాయకులను నిలబెట్టండి. మీరు నాయకత్వం పెంచుకోకపోతే కొద్దిమంది వ్యక్తుల సమూహానికి లొంగాల్సి ఉంటుంది.

★ శ్రీ బొత్స పరిస్థితే అలా ఉంటే మీ పరిస్థితి ఏంటి?

రాష్ట్రంలో ఒక మంత్రితో పాటు ఐదుగురు ఎమ్మెల్యేలు తూర్పుకాపుల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏ ఒక్కరు కూడా మీ సమస్యను పరిష్కరించే పరిస్థితి లేదు. మంత్రి అయిన బొత్స సత్యనారాయణ గారు కూడా మీ సమస్యలను అధినాయకత్వానికి చెప్పడం తప్ప చేసేది ఏమీ లేదు. ఆయన పరిస్థితే అలా ఉంటే ఇక మీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోండి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకోండి. మీ సమస్యల పరిష్కారానికి జనసేన నిలబడుతుందని మనస్ఫూర్తిగా నమ్మితే జనసేన పార్టీకి ఓటు వేయండి. తెలంగాణలో పర్యటించినప్పుడు బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను.

★ ఆయన కోడి కత్తి డ్రామా ఆడుతుంటే..

నేను శ్రీకాకుళంలో పర్యటించలేదని, ఉద్దానం సమస్య గురించి తెలీదు అన్నట్లు ముఖ్యమంత్రి అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. ఆయన కోడి కత్తి డ్రామాలు ఆడుతున్నప్పుడు నేను ఉద్దానంలో తిరుగుతున్నాను. ఆయనకు తెలియకపోతే తెలుసుకొని మాట్లాడాలి. ఉద్దానం సమస్యను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేశాను. ఆయనకు నిజంగా కిడ్నీ బాధితుల పట్ల ప్రేమ ఉంటే... ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి. నేను వాళ్లలా తేనే పూసిన కత్తిని కాదు. తియ్యని అబద్ధాలు చెప్పి మిమ్మల్ని మోసం చేయను. ఒక్క సినిమాను ఆపడానికి వాళ్లు యంత్రాంగాన్ని అంతా ఉపయోగించినప్పుడు.. తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికేట్ ఇవ్వడానికి మనం ఎందుకు యంత్రాంగాన్ని వాడకూడదు.. అధికారాన్ని వాళ్లు దుర్వినియోగం చేస్తే... మేము సద్వినియోగం చేస్తాం. తూర్పు కాపుల సమస్యల పరిష్కారానికి అండగా నిలబడతాం. వాళ్ల హక్కుల కోసం దేహీ అనే పరిస్థితి నుంచి సాధించుకునే స్థితికి తీసుకెళ్తామ"ని హామీ ఇచ్చారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

జగనన్న ఇళ్లు.. వైసీపీ నేతలకు కాసుల పంట

★ పేదలను బెదిరించి లాక్కోవాలని చూస్తున్నారు
★ కుటుంబ ఆస్తులు పెంచుకోవడమే వైసీపీ ఉత్తరాంధ్ర నాయకుల లక్ష్యం
★ మత్స్యకారులను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం
★ జనసైనికులు ధైర్యంగా పోరాడాలి
★ బొబ్బిలి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'జగనన్న ఇళ్ల పేరుతో వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు.. పేదోడికి కనీసం సొంత ఇల్లు లేకుండా చేశారు. చాలా తక్కువ మొత్తంలో రైతులు వద్ద నుంచి భూములు కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో ప్రభుత్వం నుంచి పరిహారం జేబులో వేసుకున్నారు.. ఇదంతా ప్రణాళిక ప్రకారం జరిగిన దోపిడీ' అని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా పార్టీ సమీక్ష సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఉదయం బొబ్బిలి నియోజకవర్గం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని సమస్యలను పార్టీ పరిస్థితులను జనసైనికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జగనన్న ఇళ్ల కోసం ఇచ్చే పట్టా ఎందుకు పని చేస్తుందో.. దాని మీద ఏమీ ఉందో కూడా అర్థం కాని పరిస్థితి ఉంది. ఇచ్చిన భూమిని కూడా పేదల దగ్గర నుంచి బెదిరింపులు చేసి లాక్కోవాలని చూస్తున్నారు. కుటుంబ ఆస్తులు పెంచుకోవడం కోసం ఉత్తరాంధ్ర నాయకులు రాజకీయంగా పని చేయడంతోనే సరిపోయింది. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు, బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచన లేదు. ఉత్తరాంధ్ర ప్రజలకు న్యాయం చేయలేని ఈ ప్రభుత్వం తన చర్యను సమర్థించుకోవడానికి మాత్రం ముందుంటుంది. ఉత్తరాంధ్రకు ఏం చేశారని ప్రశ్నిస్తే.. వారిపై బూతులతో తిట్టించడం అలవాటు చేసుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రజల అభ్యున్నతి మీద వైసీపీ నాయకులకు దృష్టి ఉందా? సొంత రాష్ట్ర అభివృద్ధి కోసం కనీసం పరిశ్రమలు ఉపాధి కూడా చూపలేకపోయారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్ర ప్రాంతం మరింత వెనక్కు వెళ్లిపోయింది.

★ వేట విరామ భత్యం కూడా న్యాయంగా ఇవ్వడం లేదు

మత్స్యకారులు వేటకు వెళ్ళని సమయంలో ప్రభుత్వం న్యాయబద్ధంగా అందించే వేట విరామ భత్యం కూడా చాలా మందికి అందడం లేదు. దానికి రకరకాల కారణాలు చెప్పి ఆపేస్తున్నారు. రాష్ట్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు 1.91 లక్షల మంది ఉంటే కేవలం వేట విరామ భత్యం మాత్రం 90 వేల మందికే వస్తోంది. ఈ విషయంలోనూ మత్స్యకారులకు వైసీపీ ప్రభుత్వం న్యాయం చేయడం లేదు. మత్స్యకార భరోసా పేరుతో ఇస్తున్న డబ్బులు కూడా అర్హులకు అందడం లేదు. ఈ అంశాల మీద జనసేన పార్టీ పూర్తి చిత్తశుద్ధితో పోరాడుతుంది. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి 25 కిలోమీటర్లకు ఒక చిన్న ఫిషింగ్ హార్బర్ లేదా జెట్టిలు ఉంటాయి. 975 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్లో మాత్రం జెట్టిలు, చిన్న చిన్న ఫిషింగ్ హార్బర్ల ఊసే లేదు. మత్స్యకారులకు ఉపాధి చూపించకుంటే వారు వలసలు వెళ్ళక ఎలా ఉంటారు..? వారి కుటుంబాలు ఎలా గడుస్తాయి..? రూ.600 కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పారు.. ఇప్పటి వరకు ఒక్క ఇటుక వేయలేదు. ఉత్తరాంధ్రలో కీలకమైన 34 గ్రామాలను ఒడిశా తీసుకోవాలని చూస్తోంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో ఉత్తరాంధ్ర ప్రజలకు వివరించాలి.

★ కావాలని సమస్యలు సృష్టిస్తారు జాగ్రత్త..!

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జనసైనికులు కట్టుబడి ఉండాలి. జన సైనికుల ఐక్యత రాజకీయ శత్రువులను భయపెట్టాలి. మనలో మనకి విభేదాలకు రకరకాల ప్రయత్నాలు జరుగుతాయి. వాటిని ఆలోచనతో ధైర్యంగా ఎదుర్కోవాలి. జన సైనికులు ఒకరికొకరు సమాచారం ఇచ్చుకుని ముందుకు సాగాలి. ప్రజా ఉద్యమాలలో ధైర్యంతో ముందుకు సాగండి. భవిష్యత్తులో విజయనగరంలో గొప్ప మార్పు తీసుకువద్దాం. ఉపన్యాసాల వల్ల, సోషల్ మీడియాలో ప్రసంగాల వల్ల నాయకులు అయిపోదామంటే కుదరదు. క్షేత్రస్థాయిలో పదిమంది జనసైనికుల్ని కలుపుకొని ప్రజా సమస్యల మీద పోరాడడంలోనే నాయకత్వం ఉంటుంది. ఈ పోరాటంలో మీకు ఎదురయ్యే ఏ సమస్యకైనా జనసేన పార్టీ అండగా నిలుస్తుంది" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీముత్తా శశిధర్, పార్టీ నేతలు శ్రీ గిరడా అప్పలస్వామి, శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీ బాబు పాలూరి, శ్రీమతి ఏ.దుర్గా ప్రశాంతి, శ్రీ బోడపాటి శివదత్ తదితరులు పాల్గొన్నారు.

★ జనసేన పార్టీలో చేరికలు

ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా పనిచేసి ఇటీవల రిటైర్ అయిన ఆమదాలవలసకు చెందిన శ్రీ పాత్రుని పాపారావు జనసేన పార్టీలో చేరారు. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఆయనకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీ కోసం తపనతో క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. ఆయనతోపాటు శ్రీకాకుళంకు చెందిన శ్రీ పొదిలాపు స్వామి నాయుడు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్టీ నాయకుడు శ్రీ పెడాడ రామ్మోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ తో మేము సైతం అంటున్న ఎన్.ఆర్.ఐ. జన సైనికులు

★ పిఏసీ సభ్యులు శ్రీ నాగబాబు సమక్షంలో రూ. 17 లక్షల చెక్ జనసేన పార్టీకి అందజేసిన శ్రీ శరభయ్య

శతఘ్ని న్యూస్: ఇప్పటం గ్రామంలో ఇళ్ల కూల్చివేతకు గురైన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తాన్న జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి చేయూతగా మేము సైతం అంటూ యూ.ఎస్.ఏ. నుండి ఎన్.ఆర్.ఐ. జన సైనికులు రూ. 17 లక్షలు జనసేన పార్టీకి విరాళంగా అందజేశారు. శనివారం హైదరాబాదులోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు, పార్టీ నాయకులు శ్రీ ఉదయ్ శ్రీనివాస్ గారు సమక్షంలో శ్రీ శరభయ్య గారు చేతుల మీదుగా రూ. 17 లక్షలు చెక్ రూపంలో జనసేన పార్టీకి అందజేశారు. యూ.ఎస్.ఏ.లో నివాసం ఉంటున్న ఎన్. ఆర్.ఐ. శ్రీ స్వామి అనిశెట్టి ఆధ్వర్యంలో శ్రీ శరభయ్య పొలకం, కిరణ్, సాయి రాజ్, రాజేష్, నాగు కూనసాని నేతృత్వంలో విరాళం నిధులు సేకరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 3 వేల మందికి పైగా ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తూ వారి పిల్లల విద్య, భవిష్యత్తు అవసరాలకు కూడా చేయూతనిస్తున్నారని స్పష్టం చేశారు. అదేవిధంగా గతంలో కోవిడ్ మహమ్మారి విలయ తాండవం చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ నిధికి రూ. 1 కోటి, తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు రూ. 50 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారని, మిలిటరీ వెల్ఫేర్ ఫండ్ కోసం రూ. 1 కోటి, వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు.. ఇలా ఎంతోమందికి లెక్క కట్టలేనన్ని సహాయ సహకారాలు చేస్తున్నారని చెప్పారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రవాస భారతీయులు అడపా దడపా తమ వంతు చేయూతను అందించడం అభినందనీయమని., మీరిచ్చే ప్రతీ పైసా జనసేన పార్టీ ద్వారా ప్రజా సంక్షేమానికి వినియోగించబడుతుందని భరోసానిచ్చారు.

* "నా సేన కోసం-నా వంతు"కు ఎన్.ఆర్.ఐ. రూ. 1 లక్ష చెక్ అందజేత

"నా సేన కోసం-నా వంతు" కార్యక్రమంలో భాగంగా చికాగోలో నివాసం ఉంటున్న ప్రవాస భారతీయుడు శ్రీ జీ. నాగరాజు రూ. 1 లక్ష జనసేన పార్టీకి విరాళంగా అందజేశారు. శ్రీ నాగరాజు గారి తల్లి గారు శ్రీమతి రామలక్ష్మమ్మ, శ్రీమతి లావణ్య, కుమార్తె నాగకృతిక చేతుల మీదుగా జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు సమక్షంలో చెక్ రూపంలో జనసేన పార్టీకి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు నాగరాజు గారి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 27 నవంబర్ 2022



వితండం... బూతుల పంచాంగమే వైసీపీకి తెలుసు



★ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందడం లేదు
★ ఈ ముఖ్యమంత్రి తీరు పట్ల ప్రజల్లో ఏవగింపు మొదలైంది
★ ఉపాధి లేక, వలసలతో యువత అల్లాడుతున్నారు
★ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉంది
★ ఉత్తరాంధ్ర సహజ వనరులను దోచేస్తున్నారు
★ విజయనగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'వితండ వాదన.. అవగాహన లేమి తప్ప ఈ ముఖ్యమంత్రికి ఏమి తెలీదు. బటన్లు నొక్కడమే తనకు తెలిసిన విద్యగా, సంక్షేమం పేరుతో మొత్తం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ముఖ్యమంత్రి చేస్తున్న పాలన పట్ల ప్రజల్లో ఏవగింపు మొదలైంద'ని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా నియోజకవర్గాల సమీక్షల కోసం వచ్చిన ఆయన శనివారం ఉదయం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ప్రకటనల పేరుతో, సంక్షేమం చేస్తున్నామని ప్రజల్ని మోసం చేస్తున్నారు. అందుతున్న సంక్షేమం కూడా నికరంగా అందడం లేదు. సంక్షేమ పథకాలకు ఒక దిశా దశ లేదు. పింఛన్లు మంజూరు, రేషన్ కార్డులు ఇవ్వడం వంటివి క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదు. బటన్లు నొక్కుతూ అద్భుతం చేస్తున్నాను అంటున్న ఈ ముఖ్యమంత్రి ఆగిపోయిన పింఛన్లు, రేషన్ కార్డుల విషయంలో ఏం సమాధానం చెబుతారు..? జగనన్న ఇళ్లలో అంతులేని అవినీతి జరిగింది. దీనిపై జనసేన పార్టీ చేపట్టిన సోషల్ ఆడిట్ లో విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. కచ్చితంగా దానిని ప్రజల ముందుపెడతాం.

★ బెదిరింపులే లక్ష్యం

ఇటీవల శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటించిన గుంకలాంలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులను ఇల్లు కట్టుకోవాలని సతాయిస్తున్నారు. ఇల్లు నిర్మించుకోకపోతే పట్టాలు లాక్కుంటామని బెదిరిస్తున్నారు. కనీసం ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇల్లు కట్టుకోవాలి అంటే పేదలు ఎలా కట్టుకుంటారు..? రోజువారీ కూలీలు ఇప్పుడు అర్జెంటుగా అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటే వారి పరిస్థితి ఏమిటి..? ఈ ప్రభుత్వం ప్రజలను బెదిరింపులకు గురిచేసి పాలన సాగించాలని భావిస్తోంది. క్షేత్రస్థాయిలో జనసైనికులు జగనన్న ఇళ్లలో జరుగుతున్న అవినీతిపై పోరాడుతున్నారు. ఆ ఇళ్లలో అవినీతిని ప్రజలకు తెలియచెప్తాం.

★ ఒకే కుటుంబం వనరులు దోచుకుంటోంది

విజయనగరం జిల్లాలో ఒకే కుటుంబం ఇక్కడ ఉన్న అపార సహజ వనరులను దోచుకుంటోంది. ఇష్టానుసారం మైనింగ్ చేస్తూ, అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతూ విజయనగరం జిల్లాను కొల్లగొడుతున్నారు. జాతికి చెందాల్సిన సహజ వనరులను జేబులో వేసుకుంటున్నారు. మత్స్యకార గ్రామాల్లో గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. వలసలు నిరోధించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. జెట్టీలు, చిన్న ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తే మత్స్యకారులకు ఎంతో ఉపయోగం. అలాంటిది ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఇస్తున్న మత్స్యకార భరోసా సైతం అర్హులకు అందడం లేదు. మత్స్యకారుల సమస్యలను పూర్తిగా ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది.

★ ప్రాజెక్టులను పట్టించుకోలేదు

ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా కీలకం. వాటికి చాలా చిన్న మొత్తంలో డబ్బు ఖర్చుపెట్టినా అవి పూర్తి అయ్యేవి. వాటి మీద ఈ ప్రభుత్వం కనీస దృష్టి పెట్టలేదు. అడిగితే కేసులు పెడుతున్నారు.. బెదిరిస్తున్నారు. విజయనగరం జిల్లాలో భయంకరమైన వాతావరణం ఉంది. చిన్నచిన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు సైతం ఎవరో కొందరు ఫోన్ చేస్తే ఇచ్చే విధంగా తయారయ్యాయి. ఇక్కడ యువతలో నిస్పృహ, ఆందోళన స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాడిపూడి రిజర్వాయర్ పర్యాటకం మీద సుమారు 300 మంది బతికే అవకాశం ఉంది. దానిని పూర్తిగా నిలుపుదల చేశారు. ఎక్కడో కృష్ణా నదిలో పడవ ప్రమాదం జరిగితే ఇక్కడ పర్యాటకం నిలిపివేయడం దారుణం. వ్యవస్థలో ఎక్కడైనా పొరపాటు జరిగితే దానిని సరిదిద్దే ప్రయత్నం ఈ ముఖ్యమంత్రి చేయరు. ఆ పొరపాటును మరింత పెద్దది చేసి ఎదుటివారిపై వ్యక్తిగత విమర్శలకు దిగడం మాత్రమే ఈ ముఖ్యమంత్రికి తెలుసు. కొండలు, గుట్టల్ని ఇప్పటికే మింగేశారు. చెరువులను సైతం ఆక్రమిస్తున్నారు. వాళ్ల వ్యాపారాలకు, వాళ్ల మాల్స్ పార్కింగ్ కోసం విజయనగరంలో చెరువును ఆక్రమించిన ఘటన నా దృష్టికి తీసుకువచ్చారు. ఇదే పరిస్థితి కొనసాగితే విజయనగరం జిల్లా పూర్తి ఊబిలో కూరుకుపోతుంది.

★ ప్రతి సమస్య బయటకు తీసేలా వాట్సాప్ గ్రూప్

జనసేన పార్టీ ప్రతి ప్రజా సమస్యను బయటపెట్టాలని భావిస్తోంది. ప్రజా సమస్యలపై పోరాటం కోసం పటిష్టమైన ప్రణాళిక రూపొందిస్తాం. ప్రతి నియోజకవర్గం పరిధిలో ఒక ప్రత్యేకమైన వాట్సాప్ గ్రూప్ ను ప్రారంభించి నియోజకవర్గంలోని కీలకమైన సమస్యలు గుర్తించేలా కార్యాచరణ తయారు చేస్తాం. బిడ్డల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసే జనసేన నాయకత్వాన్ని తయారు చేయడమే ముందున్న లక్ష్యం. జనసైనికులు ప్రజా పోరాటాల్లో ఎక్కడా భయపడాల్సిన అవసరం లేదు. పార్టీ న్యాయ విభాగం అండగా నిలబడుతుంది. ఎన్నికల పొత్తులు, ఎన్నికల వ్యూహాల గురించి పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయం తీసుకుంటారు. వైసీపీ విముక్త ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం కనిపిస్తోంది. జనసేన పార్టీకి పదవులు కన్నా రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యం" అన్నారు. సమావేశంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ ముత్తా శశిధర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్విని, జనసేన నాయకులు శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీమతి ఎ.దుర్గా ప్రశాంతి, శ్రీ బోడపాటి శివదత్,శ్రీ గిరడా అప్పలస్వామి,శ్రీమతి లోకం మాధవి, శ్రీ ఆదాడ మోహన్ రావు,శ్రీ వబ్బిన సత్యనారాయణ పాల్గొన్నారు.

★ అంబేద్కర్ చూపిన బాటలో జనసేన ప్రయాణం

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి శ్రీ మనోహర్ గారు శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుడు అంబేద్కర్ చూపిన బాటలో, ఆయన సాధన కోసం జనసేన పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు అన్నారు. జనసేన పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి మహనీయుడి సేవలను స్మరించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

పాలకొండ జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: వీరఘట్టం, పాలకొండ, సీతంపేట మండలాల నుంచి జనసేన పార్టీలోకి పాలవలస యశస్విని ఆధ్వర్యంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కొంతమంది పార్టీలో చేరడం జరిగింది. గతంలో పి ఆర్ పి జిల్లా మహిళా కోఆర్డినేటర్ కర్రీ కళ్యాణి, కిమిడి సురేష్, పొట్నూరు శంకర్, సవర సింహాద్రి, సవర గణేష్, సవర రాజేష్, జడ్డు రాజేష్ తదితరులు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ నాయకులు జనసేన జానీ, పోరెడ్డి ప్రశాంత్, పొట్నూరు రమేష్, జామి అనిల్ పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్ ను కలిసిన రాజాం నియోజకవర్గం నాయకులు యు.పి.రాజు

శతఘ్ని న్యూస్: రాజాం: విజయనగరం జిల్లా పర్యటనకు విచ్చేసిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా రాజాం నియోజకవర్గం నాయకులు ఉర్లాపు పోలరాజు కలిశారు. నియోజకవర్గం లోని పలు సమస్యలు మనోహర్ కి వివరించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జరగబోయే శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా రాజాం నియోజకవర్గం ప్రత్యేకంగా వస్తామని అన్నారు. యు.పి.రాజుతో పాటు నాయకులు సామంతుల రమేష్, కుమారి, నాగరాజు, హరిబాబు మరియు మండల నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి.. గర్భానను ఆదేశించిన నాదెండ్ల

శతఘ్ని న్యూస్: పాలకొండ: జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను, పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సదర్భంగా నాదెండ్ల మనోహర్ సత్తిబాబుతో మాట్లాడుతూ.. పార్టీ గెలుపు దిశగా కసరత్తు చేయాలని, అందుకు పాలకొండ నియోజకవర్గంలో పార్టీని సంసిద్ధం చెయ్యమని ఆయన ఆదేశించారు. గర్భాన సత్తిబాబు పాలకొండ నియోజకవర్గంలో వున్న ప్రధానమైన సమస్యలు, ఆ ప్రాంత వాసుల యొక్క సమస్యలు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆయనతోపాటు పాలకొండ నియోజకవర్గం జనసైనికులు పాల్గొన్నారు.

నాదెండ్లను కలిసిన టెక్కలి జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: టెక్కలి: పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను టెక్కలి నియోజకవర్గం జనసేన నాయకులు సుధీర్ మెడిబోయిన, పల్లి కోటేశ్వర రావు, పూర్ణ చంద్ర, రాం ప్రసాద్, చందు, ప్రసాద్, పవన్, ఎల్. ప్రసాద్, శ్రీను, పవన్ కళ్యాణ్, షణ్ముఖ, జనార్దన్ గౌరవప్రదంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేసి, పార్టీ బలోపేతం కోసం వారు చేస్తున్న పార్టీ కార్యక్రమాల గురించి వివరించి, నాదెండ్లను సన్మానించారు.

జనసేన బలోపేతం కోసం కృషి చేయండి: వంగ లక్ష్మణ్ గౌడ్

పోతిరెడ్డిపల్లి జనసైనికులతో సమావేశమైన వంగ లక్ష్మణ్ గౌడ్

జనసేన బలోపేతంపై దిశానిర్దేశం

శతఘ్ని న్యూస్:నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మజిపెట్ మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామం (వంగ లక్ష్మణ్ గౌడ్ స్వగ్రామం) జనసైనికులతో సమావేశమైన వంగ లక్ష్మణ్ గౌడ్.. గ్రామంలోని జనసైనికులకు పార్టీని గ్రామంలో సంస్థాగతంగా పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని వారికి దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగ విజయ్ భాస్కర్ గౌడ్, సైదుల్, ప్రసాద్, శ్రవణ్ కుమార్ రెడ్డి, అల్తాఫ్, రామకృష్ణ, రాచుర్ శివ, బాలకృష్ణ, అబ్బా అంజి, శివ, రాకేష్, రాములు, మంగ శ్రీకాంత్, కత్తే మల్లేష్, గొల్ల పరశరాములు, రాచురి నరేష్, సాదిక్ పాష, దన్నే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: అమలాపురం:డా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టి బత్తుల రాజబాబు అధ్వర్యంలో 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ తరుపున దేశప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ డా బి.ఆర్. అంబేద్కర్ చే రూపొందించబడి, 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జన సైనికులు అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

ఎంపీపీ సత్యవాణికి అస్వస్థత.. పరామర్శించిన శంకర్ గౌడ్

★అస్వస్థతకు గురైన ఎంపీపీ సత్యవాణి.. కిమ్స్ ఆస్పత్రిలో చేరిక
★సత్యవాణి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్న శంకర్ గౌడ్
★సత్యవాణి ఆరోగ్యం బాగుపడాలి అని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు

శతఘ్ని న్యూస్: హైదరాబాద్: మలికిపురం జనసేన ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి మండల పరిషత్ కార్యాలయంలో మండల మీటింగ్ లో మాట్లాడుతూ అకస్మాత్తుగా అస్వస్థతకు గురైయ్యారు. రాజోలు మరియు రాజమండ్రి హాస్పిటల్ కి తీసుకుని వెళ్లగా అక్కడ ఉన్న హాస్పిటల్ సిబంది వాణి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కిమ్స్ కి తీసుకుని వెళ్ళమని సూచించారు. మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది. శనివారం అన్ని పరీక్షలు జరిపి.. ఆదివారం ఉదయం ఆపరేషన్ చేయనున్నారు. విషయం తెలుసుకొన్న తెలంగాణ ఇంచార్జ్ శంకర్ గౌడ్, జనసేన తెలంగాణ వీరమహిళా విభాగం చైర్మన్ కావ్య ముదిరాజ్, వైస్ చైర్మన్ రత్న పిల్ల, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అరుణ, సుజాత, వెంకట్ లక్ష్మి హాస్పిటల్ కి వచ్చి సత్యవాణి ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీర మహిళా విభాగం నుండి కూడా ఒక బృందం కిమ్స్ కి రావడం జరిగింది. రాజోలు నుండి కూడా నాయకులు హాస్పిటల్ కి వెళ్ళి హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నారు. సత్యవాణి ఆరోగ్యం బాగుపడాలి అని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హంద్రీనీవా నీటిని మార్చి వరకు విడుదల చేయాలి.. ఆలూరు జనసేన రాస్తారోకో

శతఘ్ని న్యూస్: ఆలూరు: మార్చి వరకు హంద్రీనీవా నీటిని విడుదల చేయాలని నియోజకవర్గ జనసేన నాయకులు తేర్నేకల్ వెంకప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం దేవనకొండ-కర్నూలు రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెర్నేకల్ వెంకప్ప మాట్లాడుతూ.. ఆలూరు నియోజకవర్గం భవిష్యత్తు రిజర్వాయర్లతోనే ముడిపడిఉందని.. సమీప భవిష్యత్తులో ఆలూరు నియోజకవర్గ రైతంగాన్ని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఐక్యత చేసి ముందుకు తీసుకెళ్తాం అని తెలియజేస్తూ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జయరాం గడప గడప కార్యక్రమంలో మార్చి వరకు హంద్రీనీవా నీరు వస్తుందని పంటలు వేసుకోండని చెప్పడంతో రైతులు వేలాది ఎకరాల్లో వేరుసెనగ మరియు మిరప పంటలు సాగు చేశారన్నారు. హంద్రీనీవా అధికారులు మాత్రం డిసెంబర్ వరకు మాత్రమే నీటి పంపిణీ ఉంటుందని ప్రకటన ఇవ్వడంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా ఉందన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేపట్టి ఇన్చార్జి తహసీల్దార్ సుదర్శనంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మక్బూల్, బడేసాబ్, సరోజ, ఆంథోని, నందు, రామలక్ష్మన్న, నాగరాజు, రైతులు, మహిళలు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

ప్రజా సమస్యలపై వినతిపత్రం స్వీకరణకు కూడా జంకుతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు: చెన్నారెడ్డి మనుక్రాంత్

శతఘ్ని న్యూస్: నెల్లూరు కార్పొరేషన్లోని స్థానిక సమస్యల పై నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వటానికి నెల్లూరు మన్సిపల్ ఆఫీసుకు చేరుకున్న వారిని బారీ సంఖ్యలో పోలీసులు లోపలికి రానివ్వకుండా ఆంక్షలు విధించారు. తదుపరి కార్యకర్తలను రానివ్వకుండా నాయకులను మాత్రం పరిమితి సంఖ్యలో లోనికి అనుమతించారు. లోనికి వెళ్లేటప్పటికి శనివారం ఉదయం నుంచి మూడు సార్లు ఆపాయింట్మెంట్ రీషెడ్యూల్ చేసి కూడా మున్సిపల్ కమీషనర్ హరిత అందుబాటులోకి రాలేదు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ మరియు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ మాట్లాడుతూ.. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేము పర్యటిస్తున్నపుడు అనేక సమస్యలు ప్రజలు మా దృష్టికి తీసుకొని వచ్చారు. రోడ్లదుస్థితి, దోమల సమస్య, డ్రైనేజి కాలువలు పూడికలు తీయకపోవడం, కుక్కలు, పందుల స్వైరవిహారం, చెత్త సేకరించటంలో జాప్యం మొదలగు సమస్యలు ముఖ్యంగా 1. నెల్లూరు నగరంలో ఇటీవల పడిన వర్షం కారణంగా రోడ్లు అన్ని జలమయం అయిపోయాయి. మున్సిపల్ పరిధిలో రోడ్లు వేసిమరల అండర్ గ్రౌండ్ వాటర్ పైపులైన్స్ త్రవ్వి ఆ రోడ్లన్ని అస్థవ్యస్థం అయిపోయాయి. 2. నెల్లూరు నగరంలో పన్నులు వసూలు చేసుకునే ఇల్లుతప్ప, ఏ పాయింట్లో చెత్తను క్లియర్ చేయండం లేదు, వాటి వల్ల దుర్వాసన, దోమలు ఎక్కువుగా అయిపోయినాయి. వాటిని పట్టించుకోవడంలేదు. 3. అంతే కాకుండ రోడ్లల్లో పగలు, రాత్రుళ్లు వీధి కుక్కలు, పందులు వలన ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 4. మురుగు ఏర్పడటం వలన దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ విషజ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు కూడా ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ తో పాటు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా మరియు నగర నాయకులు గుత్తు శ్రీకాంత్, కంతర్, అక్కిశెట్టి శ్రీధర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తణుకు జనసేన ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: తణుకు: తణుకు పట్టణం, హౌసింగ్ బోర్డ్ కాలనీలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు దళిత సంఘ నాయకులు స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం అందుకే మన రాజ్యాంగ గొప్పతనాన్ని గుర్తు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండలం అధ్యక్షులు ఆకేటి కాశి, తణుకు నియోజకవర్గ అధికార ప్రతినిధి పంతం నానాజీ, జవ్వాది ప్రసాదు, ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్టే సుజనారావ్, దిద్దే మధుబాబు, చదలవాడ నాని, కారుమంచి మిత్ర మరియు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన కౌముది విద్యాసంస్థల అధినేత పాత్రుని పాపారావు, పొదిలాపు స్వామినాయుడు

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస: ప్రముఖ విద్యావేత్త మరియు కౌముది విద్యాసంస్థల అధినేత పాత్రుని పాపారావు మరియు ప్రముఖ వ్యాపారవేత్త పొదిలాపు స్వామినాయుడు ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు సమక్షంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాత్రుని పాపారావు జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ భావజాలం తనకి స్ఫూర్తిని కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పైడి మురళి మోహన్, మురపాక రాజశేఖర్ పాల్గొన్నారు.

జనసేన పార్టీని బలోపేతం చేయడానికి చర్చలు

శతఘ్ని న్యూస్: ఆచంట: శుక్రవారం పిఎసి సభ్యులు పితాని బాలకృష్ణ, స్టేట్ కార్యదర్శి బోణం చిన్న బాబు, ఆచంట నియోజకవర్గం మండల ప్రెసిడెంట్ బాలాజీ, పోడూరు మండల ప్రెసిడెంట్ పితాని వెంకటేష్, పోడూరు ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్, రీజినల్ కోఆర్డినేటర్స్ మహిళా విభాగం కాట్నం విశాలి, కడలి ఈశ్వరి మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసేన పార్టీ పిఎసి సభ్యులు చేగొండి సూర్య ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతం చేయడానికి చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంలో వచ్చిన ముఖ్య నాయకుల అందరికీ చేగొండి సూర్య ప్రకాష్, బోనం చిన్న బాబు చేతుల మీదగా వారిని శాలువా కప్పి సత్కరించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022



రాయపాటి అరుణతో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ జూమ్ సమావేశం



జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో రెవ జూమ్ సమావేశం

పలు దేశాల నుండి జూమ్ సమావేశంలో పాల్గొన్న ఎన్నారై జనసేన నాయకులు మరియు వీరమహిళలు.

శతఘ్ని న్యూస్: జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో ఆ టీమ్ ఫౌండర్ సురేష్ వరికూటి ఆధ్వర్యంలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యురాలు మరియు ఎన్నారై వీరమహిళ పద్మజ రామిశెట్టి అధ్యక్షతన, ముఖ్య అతిథిగా జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణతో శనివారం జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. తమ తమ దేశాల నుండి ఒక్కొక్కరిగా సేవలు అందించడం కంటే అందరూ సంఘటితమై ప్రపంచ వ్యాప్తంగా అన్ని టీంలు కలిసి ఒక్క టీంగా వెళ్ళాలి అనే ముఖ్యలక్ష్యంతో ఏర్పడినటువంటి "జె.ఎస్.పి గ్లోబల్ టీం" నుండి వివిధ దేశాలకు చెందిన ఎన్నారై జనసేన నాయకులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. రాయపాటి అరుణ మాట్లాడుతూ వారి రాజకీయం ప్రయాణం ఎలా సాగుతుందో వివరించడం జరిగింది. నాకు రాజకీయం తెలిసిందే పవన్ కళ్యాణ్ వల్లే అని చెప్పాలి. వారి మీద ఉన్న అభిమానాన్ని రాజకీయ అభిమానంగా మార్చుకున్నానని అది 2014 నుంచి సైకిల్ వేసుకొని ఇంటి, ఇంటికి తిరిగి ఓట్లు అడగడం జరిగిందని తెలిపారు. 2019 నుండి 2020 సంవత్సరాలలో సోషల్ మీడియాలో వర్క్ చేయడంవలన, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమస్యలు చూసి ఇలాంటి పరిపాలనలో మనం బ్రతుకుతున్నామా అని, రాజకీయాలలో మార్పులు తీసుకురావాలి గ్రౌండ్ లెవెల్ లో వర్క్ చెయ్యాలి అని ఆలోచన వచ్చి జనసేన పార్టీ ఆఫీస్ ని గూగుల్ లో వెతుక్కొని ఆఫీస్ కి వెళ్లి సభ్యత్వం తీసుకొన్నానని అన్నారు. ఒక సాధారణ మధ్యతరగతి గృహణిగా ఉన్న నేను, నేడు జనసేనపార్టీ అధికార ప్రతినిధిగా ఉండడం అనేది పవన్ కళ్యాణ్ ఆశయాలే నాకు ఇన్స్పిరేషన్ అని అన్నారు. అలానే నాలాగా మాట్లాడే వాళ్ళు, పని చెయ్యగలిగిన ప్రతి మహిళా కూడా రాజకీయంలోకి వచ్చి మన వ్యవస్థని బాగు చేసేలా పని చెయ్యాలని వివరించారు. మరియు ఎన్నారై జనసైనికులు, వీరమహిళలు అడిగిన ప్రశ్నలకు ఓపికతో సమాధానాలు ఇవ్వటం జరిగింది. ముందు ముందు ఏ విధంగా మీ సేవలు జనసేన పార్టీకి అందించాలని అనుకొంటున్నారని అడిగిన ప్రశ్నకు సమాధానంగా నేను పార్టీకి ఏవిధంగా ఉపయోగపడాలి అనేది నాకు క్లియర్ విజన్ ఉంది, దాని ప్రకారం ఒక మహిళగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నా పని చేసుకొంటూ వెళుతున్నాను. జనసేనకి, జనసేన కార్యకర్తలకి ఇబ్బంది కలుగుతుంది అనుకొంటే ఎదుటి వారు ఎంతటి వారయినా ఎదిరిస్తానని అన్నారు. సురేష్ వరికూటి మాట్లాడుతూ ఒక పబ్లిక్ మీడియాలో డిబేట్స్ కి వెళ్ళినప్పుడు ప్రతి వాళ్ళు వచ్చి రాళ్లు వేస్తుంటే, ఒక ఫ్రంట్ లైన్ ఫైటర్ లాగా జనసేన తరుపున కూర్చొని ఎక్కడ ఎంత తగ్గాలి, ఎక్కడ రైజ్ అవ్వాలని మరియు ఇది కరెక్టా కాదా అని ఫిల్టర్ చేసుకొంటూ చాలా బ్యాలన్స్డ్ గా మాట్లాడడం జరిగింది. ఈ విధంగా పోరాడుతున్న మిమ్మల్ని చూస్తుంటే మాకు చాలా సంతోషంగా ఉందని రాయపాటి అరుణని అభినందించారు. జనసేన పార్టీని గ్రౌండ్ లెవెల్లో స్ట్రాంగ్ అవ్వాలి అంటే మీ ఆలోచన ఏమంటారు ప్రశ్నకు పవన్ కళ్యాణ్ ఒక్కరి వల్లే జనసేన గ్రాఫ్ పెరుగుతుందనే ఆలోచన మార్చుకొని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పార్టీకి పని చెయ్యాలి. నియోజకవర్గ వారీగా పదవులు తీసుకొన్న వారు ఆ పదవి బాధ్యతలు తెలుసుకొని ఆ ఏరియాలో మనం ఏమి చేస్తే బలపడుతుందని తెలుసుకొని గ్రౌండ్ లెవెల్లో ఇంకా కృషి చెయ్యాలి వాళ్ళు 100% చేస్తున్నాము అనుకొంటే అది సరిపోదు 1000% చెయ్యాలి అనుకొని చేసుకొంటూ పోవాలని అన్నారు. పార్టీని పవన్ కళ్యాణ్ మాత్రమే భుజాల మీద మోస్తున్నారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో మనమందరం ఆయన వెంటే నిలబడి ఈ పరిస్థితిని అధిగమించాలి. మన అందరికి 2024 పవన్ కళ్యాణ్ సీఎం అయితే బాగుంటుందన్న ఆలోచన ఉంది, అది కేవలం ఆలోచనతోనే ఆగిపోకుండా మనం మరింత ప్రభావితంగా పనిచేయాలి అన్నారు. మీలాగా ప్రజలలోకి వచ్చి ప్రజా సమస్యలు మీద మాట్లాడాలి అంటే భయపడతారు అలాంటి వారికి మీరు ఇచ్చే సందేశం ఏమిటి ప్రశ్నకు సమాధానంగా మనం మాట్లాడితే ఫామిలీని ఎదో చేస్తారని భయపడుతూ పొతే రాబోయే రోజుల్లో మనగురించి పట్టించుకొనే నాధుడు లేదా నాయకుడు ఎవరు లేకుండా పోతారు. కేవలం ఒక్క బానిసత్వం మాత్రమే మిగులుతుంది. ఈరోజు మాటలకే భయపడి ఆగిపోతే ముందు ముందు సమాజంలో రౌడీయిజం పెరిగిపోతుంది. అవన్నీ తట్టుకోగలమా..? అందుకే మొక్కలోనే తుడిపేయలేనిది మాను అయ్యాక తీసెయ్యగలమా అని అందరూ ఆలోచించుకోవాలని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం డబ్బులు ఇస్తేనే ఓటు వేస్తున్నారు, లేదంటే వెయ్యటం లేదు ఇది ఎలా ఎదుర్కోబోతున్నారు ప్రశ్నకు సమాధానంగా పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలనే వ్యామోహంతో రాజకీయంలోకి రాలేదు. వ్యవస్థ పాడవుతుంది, దానిని బాగుచేయడానికి సీఎం కోసం తిరుగుతున్నారు. అది ప్రజలు ఆలోచించుకోవాలి ఇప్పుడు పల్లెటూర్లలో డబ్బు తీసుకున్న వారు తప్పకుండా ఓటు వెయ్యటానికి వస్తున్నారు. వారు డబ్బులు తీసుకున్నారు గనుక వారికే వేస్తూ పోతున్నారు. చదువుకొన్న యువత వాళ్ళని గైడ్ చేసి, ప్రజల్లో మార్పు తీసుకొని వచ్చి ఓటు అనేది కరెక్ట్ గ ఉపయోగించేలాగా మోటివేట్ చెయ్యాలి, అప్పుడే మనకు మంచి వ్యవస్థ అనేది వస్తుంది. అది ప్రజలు గ్రహించాలని చెప్పారు. ఎవరో ఇస్తున్నారని మనం ఇవ్వటానికి, ఆ ఆలోచన కూడా లేదు. ఆలా ఇస్తే సమాజంలో మార్పు అనేది రాదని గ్రహించాలని అన్నారు. ఈ సమావేశంలో జర్మనీ నుండి సురేష్ వరికూటి, చందు, ఆస్ట్రేలియా నుండి నాగ కొమ్మినేడి, హేమలత గాదిరెడ్డి, చరణ్ దామిశెట్టి, దుబాయ్ నుండి ఇంద్రనీల్ ముప్పిడి, యూకె నుండి నాగరాజు వడ్రాణం, హిమవల్లి చలికొండ, కళ్యాణ్ చక్రవర్తి మిట్ట, బాల సుబ్రహ్మణ్యం నల్లి, జోజి గుబిలి, చంద్ర కొండేపూడి, పద్మజ రామిశెట్టి, అమెరికా నుండి కళ్యాణి పత్తి, సింగపూర్ నుండి చోడసాని ప్రసాద్, పవన్ కుమార్ మర్రి, సౌత్ కొరియా నుండి నాగ వంశీకృష్ణ తిరుమలశెట్టి, డా.నవీన్ కుమార్, న్యూజిలాండ్ నుండి సాయిరాం తోట, స్వీడన్ నుండి రాజా తమ్మిశెట్టి, శ్రీహర్ష వాసా, బెల్జియం నుండి ప్రవీణ్ జాగురుమిల్లి, కెన్యా నుండి ప్రవీణ్ మొగసాటి మరియు అమల చలమలశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు



శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గ కేంద్రం పరిధిలో గల పెద్దల బుడు పంచాయితీ గంజాయిగూడ గ్రామంలో జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియ అల్లంగి రామకృష్ణ, కిలో రాజభారత్, ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. అనంతరం ఈ సందర్భంగా జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా మాట్లాడుతూ జనసేన మాటలు, జనసేన సిద్ధాంతాలు గిరిజనులను క్లుప్తంగా వివరించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తెలిపారు. కావున రానున్న రోజుల్లో జనసేన పార్టీని మీరు ప్రతి ఒక్కరు ఆదరించాలని, 2024 సంవత్సరములో గౌరవనీయులు పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాజ్ భరత్, ప్రభాకర్ రావు, కృష్ణ, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022



విజయవాడ నగరంలో నేర సంస్కృతి మరల జడలు విప్పుతుంది: పోతిన మహేష్

శతఘ్ని న్యూస్: విజయవాడ నగరంలో నేర సంస్కృతి మరల జడలు విప్పుతుందని, దీని మూలాలు దేవినేని అవినాష్ దొడ్డి నుంచే ప్రారంభమయ్యాయ అనిపిస్తుందని దేవినేని అవినాష్ వర్గం రౌడీ ఇజం గుండాయిజం చూస్తూ పోలీస్ శాఖ ఎందుకు ఊరుకుంటుందని, అవినాష్ వర్గం రౌడీయిజంకు పోలీస్ శాఖ కళ్లెం వేయలని శనివారం జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. నగరంలో తోట సందీప్ గ్రూపు తగాదాల మూలాలు, చెన్నుపాటి గాంధీ కంటిని పొడిచి వేయడం, కారు గుద్దించి సురేష్ అనే వ్యక్తిని మర్డర్ చేయడం, వంగవీటి రాధాకృష్ణ గారి పై రెక్కీ నిర్వహించడం నేడు అమాయక మహిళల్ని బ్లాక్మెయిలింగ్ చేస్తూ సాయి అనే మహిళ వ్యభిచారం చేయించడం, అదేవిధంగా మగవారిని బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు గుంజడం ఇవన్నీ దేవినేని అవినాష్ అనుచరులు చేస్తున్న దుర్మార్గాలే నాని, వీటిని కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని లేని పక్షంలో నగరంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతింటాయని, ప్రశాంతంగా ఉన్న విజయవాడ నగరంలో మరల రౌడీయిజం గుండాయిజం హెచ్ రిలే ప్రమాదం స్పష్టంగా కనబడుతుందని అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇలాంటి అరాచకాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని వీటిపై నగర ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత దేవినేని అవినాష్ పై ఉందన్నారు. అరాచకాలే కాకుండా కబ్జాల వ్యవహారం కూడా మితిమీరిపోతుందని,కార్పొరేటర్ అరవ సత్యం కృష్ణలంక లో నిర్మించిన రిటైనింగ్ వాల్ వద్ద తొలగించిన ఇళ్లలో లబ్ధిదారులు జాబితాలో అనేకతవకలు చేశారని అందులో భాగంగా కేటాయించిన 187 ఇళ్లలో 50 నుండి 60 ఇళ్ళను అవకతవకలు చేసి మరో ఇద్దరు కార్పొరేటర్లతో కలిసి సత్యం కొట్టేసిన మాట నిజం కాదా అని, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఇరిగేషన్ స్థలాలను కబ్జా చేసి మూడు షాపులతో కూడిన కాంప్లెక్స్ కట్టి ఒక్కో షాపు దగ్గర ఐదు లక్షల అడ్వాన్సు నెలకు 20వేల అద్దె వసూలు చేస్తున్నరని, ఇప్పటికే రెండు షాపులు అద్దెకిచ్చారని మిగిలిన ఒక్క షాపుకు ఐదు లక్షలు అడ్వాన్సు ఇచ్చే వారిని చూసుకుంటున్నారని, కార్పొరేటర్ కాపు కార్పొరేషన్ చైర్మన్.అడపా శేషు సినిమా హాల్స్ దగ్గర బ్లాక్ టికెట్లు అమ్ముకునే చరిత్ర మర్చిపోయారని, పవన్ కళ్యాణ్ గారి పై అనవసర విమర్శలు చేస్తు కలెక్షన్ కాలక్షేపం చేస్తున్న అడపా శేషు నేడు విజయవాడ తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలపై అవినీతి కార్యక్రమాలు పై స్పందించడం లేదని వారు స్పందించడం లేదంటే కబ్జాలకు, అరాచకాలకు, మహిళలను బలవంతంగా వ్యభిచారం కోపంలోకి లాగుతున్న అంశాలపై వారు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అదేవిధంగా దేవినేని అవినాష్ వర్గం బెల్లంపల్లి శ్రీనివాస్ తో కలిసి ఎనమలకుదురులో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కొత్తగుళ్ల వెంకటేశ్వర స్వామికి చెందిన 85 చెట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్ని అంశాలపై దేవినేని అవినాష్ విజయవాడ నగర ప్రజలకు సమాధానం చెప్పాలని ఇకనుంచి అయినా వారి తీరు మార్చుకోకపోతే వారి రాజకీయ భవిష్యత్తు శూన్యం కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి మోబినా, కార్యదర్శులు బొట్ట సాయి, సబింకర్ నరేష్ 53 వ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు, పులిచేరి రమేష్, బావిశెట్టి శ్రీనివాస్, నోచర్ల పవన్ కళ్యాణ్, మరుపిల్ల చిన్నారావు, చొక్కార నగేష్, సోమీ మహేష్ లు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలు చేసేందుకు సీఎం జగన్ అనర్హులు: పోతిన మహేష్

శతఘ్ని న్యూస్: విజయవాడ వెస్ట్: రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ మరియు నాయకులు. అనంతరం మహేష్ మాట్లాడుతూ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం జగన్మోహన్ రెడ్డి గారు సామాజిక మోసం చేస్తూ.. సామాజిక న్యాయమంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, రాజ్యాంగ దినో త్సవ వేడుకలు చేసేందుకు సీఎం జగన్ అనార్హులని, జగన్ గారి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, పాలనలో దోపిడీ విధ్వంసం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ చట్టాల్ని ధిక్కరిస్తున్నారని, రాజ్యాంగ దినోత్సవం అంటే పథకాలు పేర్లు చదవడమాని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్న చర్యలు తీసుకోకపోవడం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేకపోవడం ఇదేనా జగన్ గారు మీ పాలనలో సాధించినది అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై నిజంగా తమరికి గౌరవం ఉంటే విదేశీ విద్యా పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరుని తొలగించి వారా?కోనసీమ జిల్లాకు అంబేద్కర్ గారి పేరును పెట్టే సమయంలో ఘర్షణలకు దారి తీశాయి కానీ ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరును తొలగించి వైయస్సార్ యూనివర్సిటీ గా పేరు మార్చినప్పుడు ఎటువంటి ఆందోళన జరగలేదు అంటే దళిత వర్గాలను బహుజనులను బలహీన వర్గాల మధ్య సెంటిమెంట్ రేకెత్తించి రాజకీయ లబ్ధి పొందడమేనా తమరు అంబేద్కర్ గారికి ఇచ్చే నివాళి అని, బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలను ఏ మారుస్తూ వారిని కేవలం నామినేటెడ్ పదవులకే పరిమితం చేస్తూ ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్న మోసాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలు ఇప్పటికే గ్రహించారని రాబోయే ఎన్నికల్లో తప్పక వైసిపికి బుద్ధి చెప్తారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు నేడు జీవించి ఉంటే వారి రాసిన రాజ్యాంగం ద్వారా సీ.ఎం జగన్ లాంటి క్రిమినల్స్ అధికారంలోకి వచ్చి నందుకు తీవ్రంగా విచారించే వారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి మోబినా, కార్యదర్శులు బొట్ట సాయి, సబింకర్ నరేష్, 53వ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు, పులిచేరి. రమేష్, బావిశెట్టి శ్రీనివాస్, నోచర్ల పవన్ కళ్యాణ్, మరుపిల్ల చిన్నారావు, చొక్కార నగేష్, సోమీ మహేష్ లు పాల్గొన్నారు.

జనసేనానికి ఒక్క అవకాశం ఇవ్వండి: బండారు శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ శనివారం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు నిలబడే పార్టీ, ఒక్క జనసేన పార్టీ అని, జనసేనాని పవన్ కళ్యాణ్ వారు అందరూ వారని, వారు ఏ కొందరికో కాదని, అన్ని కులాలకు సమన్యాయంతో అందరినీ ముందుకు నడిపించే గొప్ప మనసుతో, రాష్ట్రం బాగుండాలి, రాష్ట్ర ప్రజలు, ఎవరు కష్టాల్లోకి, పేదరికంలోకి వెళ్ళకూడదని, రాష్ట్రంలో ఎక్కడ అవినీతి అనేది జరగకుండా రాష్ట్రాన్ని కాపాడాలని, నీతి నిజాయితీలతో, కంకణ బుద్ధుడై నిలబడి పోరాడుతూ, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, ఎన్నో అవమానాలను భరిస్తూ, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ముఖ్యమని, తాను నమ్మిన నీతి కోసం, రాష్ట్ర ప్రజల చేయి విడవని నాయకుడికి ఈ రాష్ట్ర ప్రజలు రేపటి రోజుల్లో ముఖ్యమంత్రిగా ఒక్క అవకాశం ఇవ్వాలని, ప్రజలందరికీ దీవెనలతో, ఒక్కసారి రాబోయే రోజులకు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే గొప్ప నాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ, కష్టం తెలిసిన నాయకుడు, పేదవారిపట్ల జాలి దయ, కరుణ కలిగిన మానవతావాదిగా, అందరిపై కరుణ చూపించే కరుణామయుడుగా, ఈ రాష్ట్ర ప్రజల అందరి దీవెనలు పవన్ కళ్యాణ్ వారికి నిండుగా మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నాను. రాష్ట్ర ప్రజలారా! కొత్తపేట నియోజకవర్గ ప్రజలారా! జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి! ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని నాయకుడిగా! అవినీతిని అంతమొందించే గొప్ప సైనికుడిగా! రాష్ట్ర ప్రజలకు చరిత్రలో నిలబడి పోయే గొప్ప పరిపాలనాదక్షుడిగా నిలబడతారని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ ఆశీస్సులు, దీవెనలు ఇవ్వాలని కోరుకుంటూ ఉన్నాను. కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఇన్చార్జిగా నిలబడి నా వంతుగా, జనసైనికులతో, కార్యకర్తలతో నిరంతరం కృషి చేస్తూ, జనసేనాని లాంటి గొప్ప నాయకుడి కోసం నీతిగా నిలబడడానికి, వారి అడుగులో అడుగు కలుపుతూ, కొత్తపేట నియోజకవర్గ నా అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు, ప్రజలందరికీ సహకారంతో ఏ మచ్చ లేకుండా ముందుకు సాగుతానని హామీ ఇచ్చుచున్నాను. న్యాయం వైపు నిలబడమని, ధర్మం వైపు నడిపించే నాయకుడి జనసేనానికి అండగా ప్రతి ఒక్కరూ తోడుగా కలిసి రావాలని కోరుకుంటూ ఉన్నాను.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

గొల్లపేట గ్రామంలో 30వ రోజు జనంతో జనసేన

శతఘ్ని న్యూస్: ఆముదాలవలస నియోజకవర్గం(మండలం) గొల్లపేట గ్రామంలో జనంతో జనసేన కార్యక్రమం జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరావు, ఎంపిటిసి విక్రమ్ ఆధ్వర్యంలో గడప గడపకి వెళ్లి సమస్యలు తెలుసుకొని మన పార్టీ సిద్ధాంతాలు తెలపడం జరిగింది. రోడ్లు సమస్య, కాలువలు లేకపోవడం ఇంటి ముందు మురికి నీరు నిల్వవుండడం వలన పిల్లలు అనారోగ్యాకి గురవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, రుద్ర, మోహన్, కోమల్, హరీష్ మోహన్, ప్రదీప్, వినోద్ తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సఖి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమం

శతఘ్ని న్యూస్: పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సఖి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సామాజిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి శ్రీమతి మాకినీడి శేషుకుమారి పాల్గొన్నారు. లయన్స్ సఖి క్లబ్ సభ్యుల సహాయక దృక్పథాన్ని ఆమె కొనియాడారు. లయన్స్ సఖి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో పేషెంట్లకు ఆహారం పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందకరం, తను కూడా సఖి క్లబ్ లో భాగస్వామ్యం కావడం నాకు ఆనందదాయకం, పిఠాపురం నియోజవర్గంలో సఖి క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేసినందుకు క్లబ్ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసి సమాజానికి సఖి క్లబ్ ద్వారా మహిళలు సేవ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సఖి ప్రెసిడెంట్ అరుణ కుమారి, సభ్యులు నాగలక్ష్మి, అమ్మాజీ, రమణి, జిల్లా జనసేన నాయకులు మొగలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, బుర్రా సూర్యప్రకాష్, మేళం రామకృష్ణ, కసిరెడ్డి నాగేశ్వరరావు, కొనమంచిలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామానికి జనసేన మేనిఫెస్టో, సిద్ధాంతాల పరిచయ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: చీరాల: పసుపులేటి సాయి మరియు చీరాల నియోజకవర్గ జనసేన యువత అధ్వర్యంలో గ్రామ గ్రామానికి జనసేన మేనిఫెస్టో మరియు సిద్ధాంతాల పరిచయ కార్యక్రమంలో భాగంగా శనివారం రావూరిపేట కొత్తకాలవ నందు ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర నుండి మొదలైన పర్యటన వినాయకపురం మీదుగా మోటుపల్లి రోడ్ మీదుగా పుల్లరివారి పాలెం పంచాయతీ పరిధిలోని రామ చంద్రపురం గ్రామంలో పర్యటించడం జరిగినది. స్థానికంగా ఉన్న జనసేన కార్యకర్త రాంబాబు సహకారంతో జెండాలతో బైక్ ర్యాలీ గా గ్రామంలో ఉన్న అన్ని వీధులలో తిరుగుతూ స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకోవడం జరిగినది. అక్కడ గమనించిన పరిస్థితులను ఆధారంగా చేసుకుని గ్రామంలో ఉన్న కాపు పెద్దలతో పసుపులేటి సాయి మాట్లాడుతూ రాబోయే రెండు వారాలలో గ్రామంలో దాదాపుగా ఉన్న 300 కుటుంబాలకు ఇంటింటికి తిరుగుతూ జనసేన పార్టీ మేనిఫెస్టో సిద్ధాంతలను తెలియపరిచే కార్యక్రమం స్థానిక జనసైనికుడు రాంబాబు ఆధ్వర్యంలో చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ జనసైనికులు కర్ణ, కిరణ్ తేజ్, దోగుపర్తి లలిత్ కుమార్, గౌరబత్తిన త్రివిక్రమ్, గోగిన సుమంత్, బీరక ధనుష్, పింజల గణేష్, రామచంద్రపురం జనసైనికులు శ్రీనివాస్, రాజు, చిన్న, శివాజీ మరియు గ్రామ కాపు పెద్దలు పాల్గొన్నారు.పర్చూరు నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొని సహకారం అందించినటువంటి జనసేన పార్టీ చిన్నగంజం మండల ప్రధాన కార్యదర్శి హరి నాయుడు కి మరియు తోట అశోక్ చక్రవర్తి కి ప్రత్యేక కృతజ్ఞతలు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాకినీడి శేషుకుమారి

శతఘ్ని న్యూస్: పిఠాపురం : గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామంలో జనసేన కుటుంబ సభ్యులు ఇటీవల పలువురు స్వర్గస్తులు కాగా విషయాన్ని తెలుసుకుని మృతి చెందిన వారికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీమతి మాకినీడి శేషుకుమారి వాటి వివరాలు ఇలా ఉన్నాయి.. చేబ్రోలు గ్రామంలో తమ్మలపూడి రత్నం, పోసిన చంద్రిక, దేవినేడి మహేష్ ఆ గ్రామంలో వారి ఇంటికి వెళ్లి, వారి చిత్రపటాల ముందు మౌనం పాటించి, వారి పవిత్రమైన ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులలో మానసిక ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం: రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ ముమ్మిడివరం మండలం గేదెలంక గ్రామంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న మాజీ ఎంపీటీసీ కడలి నాగేశ్వరరావును పరామర్శించారు. మరియు అదే గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుద్దటి సుందరమ్మ వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. మరియు అగ్రహారం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాకి భైరవమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా ఉపాధ్యక్షులు సానబోయిన మల్లికార్జున రావు, రాష్ట్ర కార్యదర్శి జక్కం శెట్టి బాలకృష్ణ, గుద్దట విజయ్, బొంతు వీరబాబు, బొంతు సత్తిబాబు, కడలి నాగేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022



వృద్ధులకు అండగా డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామం నందు ఏ ఆధారం లేక మంచాలకే పరిమితమైన చెల్లూరి వీరభద్రరావు, సత్యవతి అను వృద్ధులను వారు పడుతున్నటువంటి ఇబ్బందులను చూసిన స్థానిక జనసైనికులు పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ కు చెప్పడం జరిగింది. విషయం తెలుసుకున్న డాక్టర్ శ్రీధర్ వృద్ధులను పరామర్శించి వారి కుటుంబ అవసరాల నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకార నాయకులు పల్లేటి బాపనదొర, వీరమరెడ్డి అమర్, వేల్పుల చక్రధర్, పల్నాటి మధు, బుద్దాల సత్తిబాబు, పి కుమార్, దుడ్డు రాంబాబు, కోటిపల్లి గోపి, బావిశెట్టి నందిబాబు, కోటిపల్లి కాశి, బసవ గోపి, నాగం మధు, నాగళ్ళ జాన్, పెంట వెంకటేష్, నంది మణికంఠ, సిగటపు నారాయణరావు మరియు జనసైనికులు పాల్గొనడం.

సోంపేట తహశీల్దార్ కు జనసేన వినతి

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం, మహారాజశ్రీ సోంపేట తహశీల్దార్ రమేష్ దివ్యసముఖమునకు శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ గ్రామంనకు చెందిన నిరుపేద జగనన్న కాలనీ లబ్ధిదారులు మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్చార్ దాసరి రాజు నమస్కరించి వ్రాయు విన్నపములు. విషయం: బారువ పేట సముద్రం ఒడ్డున ఇసుక దిబ్బలపై పేదలకు ఇచ్చిన జగనన్న కాలనీ స్థలాలు నివాస యోగ్యం కానందున వేరే చోట మార్చుట గూర్చి.

అయ్యా!

మేము అనగా జగనన్న కాలనీ లబ్ధిదారులం మిమ్ములను అర్థించినది ఏమనగా, మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి సంవత్సరం పైనే అయింది శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, బారువ గ్రామంను ప్రభుత్వం వారు రెండు క్లస్టర్లుగా విభజించి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. బారువ-1 కు చెందిన లబ్ధిదారులకు పెద్దమ్మ కోవెల పక్కన, బారువ-2 కు చెందిన లబ్ధిదారులకు బీచ్లో ఇసుక దిబ్బలు వద్ద కేటాయించారు. బారువ బీచ్లో ఇసుక దెబ్బలు పై ఇచ్చిన స్థలాలు ఏమాత్రం నివసయోగ్యం కాదు. ఎందుకనగా..

1.బారువ సముద్ర తీరం తలచూ తుఫాన్లు వచ్చే ప్రాంతం. ఇప్పటికే ఫైలిన్, హుదూద్, తిత్లి తుఫాన్లను చవిచూసాము.

బీచ్లో ఇసుక దిబ్బలు నిరంతరం కోతకు గురి అవుతున్నాయి. ఆ దిబ్బల మీదే జగనన్న ఇళ్ల స్థలాల కేటాయించారు.

సెంట్రల్ గవర్నమెంట్ సి.ఆర్.జడ్ నిబంధనల ప్రకారం సముద్ర తీరానికి 500 మీటర్ల తర్వాత శాశ్వత నివాస స్థలాలు ఇవ్వాలి కానీ ఇప్పుడు పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు 500 మీటర్ల లోపే ఉన్నాయి.

పేదలైన మేము ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఇసుక దిబ్బలపై వ్యయ ప్రయాసలతో నిర్మాణాలు చేసుకోలేము. ఒక్క పునాది వేయడానికే సుమారు 3 నుంచి 4 లక్షలు అవుతుందని అంచనా. బారువఇసుక దిబ్బలపై ప్రభుత్వం వారు ఎన్ని కోట్లు వెచ్చించినా, సముద్రం తీరం పక్కనే కాబట్టి ఒక్క తుఫానుతో నేలమట్టమగును. ప్రభుత్వం వ్యయం కూడా వృధా అగును.

కాబట్టి పేదలైన మేము నివసయోగ్యం కానీ ఇసుక దిబ్బలపై ప్రభుత్వం వారు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై వ్యయ ప్రయాసలతో ఇల్లు నిర్మాణం చేసుకోలేము. నివాసయోగ్యమైన వేరేచోట ఇళ్ల స్థలాలు కేటాయించి పేదలకు న్యాయం చేస్తారని మిమ్మల్ని ఈ వినతిపత్రము మూలంగా వేడుకొంటున్నాము. ఈ కార్యక్రమంలో బైపల్లి ఈశ్వరరావు జాయింట్ సెక్రెటరి మరియు జనసేన ఇచ్ఛాపురం నాయకులు భాస్కర్, దుంగ భాస్కర్, డొక్కర ఈశ్వర్, శైలజా, రవి, దున్న శ్రీను తదతరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం దిశగా ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన అడుగులు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు దమ్మపేట మండల జనసేన వార్డు మెంబర్ యార్లగడ్డ శ్రీనివాసరావుతో సమావేశమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం సెక్రటరీ గరికే రాంబాబు, ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగం కార్యనిర్వాక సభ్యులు గొల్ల వీరభద్రం, ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, మండల కార్యదర్శి బొక్క వెంకటేశ్వర్లు తదితరులు. ఈ సమావేశంలో జనసేన పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగింది. జిల్లా నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో ముఖముఖి నిర్వహించి పార్టీ బలోపేతంపై చర్చించి.. కార్యకర్తలకు భరోసా ఇవ్వడం జరుగుతుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలలో అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా జిల్లాలోని సీనియర్ నాయకులు మరియు పార్టీ అనుబంధ కమిటీలు విద్యార్థి యువజన, వీరమహిళా విభాగం కమిటీ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి, పవన్ కళ్యాణ్ గారి భావజాలాన్ని, పార్టీ సిద్ధాంతాలను జనసైనికులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేస్తానని, అలాగే ములకలపల్లి మండలంలో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ నిర్మాణంలో అలుపెరగని కృషి చేస్తున్నారని ప్రశంసించడం జరిగింది. జనసేన కార్యకర్తలు, నాయకులు ఐక్యమత్యంతో కలిసి పోరాడి పార్టీని గ్రామస్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రామ్ తాలూరి ఆదేశాలు, సూచనల మేరకు పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి మరింత కృషి చేస్తానని తెలియజేసినారు.

రామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణ కేంద్రంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం.. ప్రజా సంఘాలు మరియు వివిధ మాధ్యమాల నేతలతో కలిసి డా.బి.ఆర్.అంబేద్కర్ కు జనసేన కోఆర్డినేటర్ రామ శ్రీనివాస్ ఘనంగా నివాళులు అర్పించి.. అంబేద్కర్ సేవలను ఆదర్శంగా తీసుకుని, జ్ఞాపకాలను మానవ హక్కుల కోసం పోరాటలతో రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల వారికి అందాలనే రాజ్యాంగ స్ఫూర్తిని రాజకీయాలకు అతీతంగా అమలుపరిచే రోజు రావాలని, ప్రజల్లో రాజ్యాంగం పట్ల అవగాహన రావాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

కోయ గోపాలకృష్ణ కుటుంబసభ్యులకు జనసైనికుల ప్రగాఢ సానుభూతి

శతఘ్ని న్యూస్: పెరుమల్లపురం గ్రామానికి చెందిన క్రియాశీలక కార్యకర్త కోయ గోపాలకృష్ణ నాటి ప్రజారాజ్యం పార్టీలో చురుగ్గా పనిచేసి నేటి జనసేన పార్టీని పటిష్టపరిచేందుకు చివరి వరకు శ్రమించారు. ఇటీవల రోడ్డు ప్రమాదం వలన మృతి చెందారు. వారి కుటుంబసభ్యులకు అండగా జనసేన పార్టీ ఎల్లప్పుడూ వుంటుంది అని తొండంగి మండల అధ్యక్షులు నాయుడు వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి చొక్కా కాశీ, తుని ఐటి కన్వీనర్ మణిబాబు, తొండంగి మండల కమిటీ సభ్యులు మరియు స్థానిక జనసైనికులు నివాళులర్పించారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

శ్రీ శ్రీదేవిగౌరీశంకరుల రథోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేడ గురుదత్ ప్రసాద్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామ శ్రీ శ్రీదేవిగౌరీశంకరుల రథోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ , ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ ని ఘనంగా స్వాగతించి శాలువ తో సత్కరించిన శ్రీరంగపట్నం గ్రామస్తులు జనసైనికులు. ఈ కార్యక్రమం లో కోరుకొండ మండల జనసేన అధ్యక్షులు మండపాక శ్రీను, సీతానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరిచర్ల విజయ్ శంకర్, కోరుకొండ కో-కన్వీనర్ ముక్క రాంబాబు, సీతానగరం కో -కన్వీనర్ కాత సత్యనారాయణ, పినిశెట్టి సాయి ప్రసాద్, దేవన కృష్ణ, మధురుపూడి గ్రామ జనసేన కమిటీ ప్రెసిడెంట్ ఆకుల ముత్యాలరావు, చీడీపీ నాగేష్, కోరుకొండ మండల కార్యదర్శి కోలా జాన్ ప్రసాద్, కోరుకొండ జనసేన పార్టీ నాయకులు తెలగంశెట్టి శివ, మేడిద వీరబాబు, గ్రామ పెద్దలు తనకాల శివాజీ, కాళ్ళ శివ, శ్రీరంగపట్నం జనసేన పార్టీ నాయకులు తన్నీరు తాతాజీ, బొబ్బిలి సత్తిబాబు, శ్రీరంగపట్నం జనసేన పార్టీ యువత అధ్యక్షులు తనకాల అజయ్ కుమార్, జాజుల కృష్ణ, గొల్ల కోటి కృష్ణ, సూర్య యాదవ్ జగత్, బొడ్డేటి వీర దుర్గ, పిల్ల ఆనంద్, కొనాల కుమార్, కనుబుద్ధి అజయ్ కుమార్, దంట్టు అనిల్, దంట్టు పండు, సూరిశెట్టి సురేష్, తనకాల ప్రవీణ్, జొమ్మల ఫణీంద్ర కుమార్, జాజుల ప్రసాద్, ముత్యాల ప్రసాద్, బిశెట్టి శ్రీను, ముత్యాల కల్కి, బత్తుల హరి, నారిపిరెడ్డి రాజు, బసమ్మ, బత్తుల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యదర్శి కవల శ్రీరామ్ ను పరామర్శించిన మేడ గురుదత్ ప్రసాద్

శతఘ్ని న్యూస్: రాజానగరం: ముక్కినాడ గ్రామానికి చెందిన రాజానగరం మండల జనసేన కార్యదర్శి కవల శ్రీరామ్ చిన్నమ్మ కవల చక్రం కొన్ని రోజుల క్రితం కాలం చేసారు అన్న విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ కవల శ్రీరామ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో రాజానగరం మండల జనసేన పార్టీ కో-కన్వీనర్ నగవరుపు భానుశంకర్, రాజానగరం మండల జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ పుచ్చర్ల సాయి, పల్లా హేమంత్, చల్లా ప్రసాద్, జనసైనికులు, ముక్కినాడ జనశ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో కోరుకొండ మండలం, కనుపూర్ గ్రామ హరిజన వాడలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల వారికి అందాలనే రాజ్యాంగ స్ఫూర్తిని రాజకీయాలకు అతీతంగా అమలుపరిచే రోజు రావాలని, ప్రజల్లో రాజ్యాంగం పట్ల అవగాహన రావాలని ఆకాంక్షిస్తూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జనసైనికులు జరిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన జన జాగృతి యాత్ర.. ఇంటింటికీ గాజు గ్లాసు మరియు షణ్ముఖ వ్యూహం

శతఘ్ని న్యూస్: రాజానగరం: కోరుకొండ మండలం, రాజవరం గ్రామంలో జనసేన జన జాగృతి యాత్రలో భాగంగా ఇంటింటికి జనసేన గాజు గ్లాసు మరియు షణ్ముఖ వ్యూహం కరపత్రాలు జనసేన పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఇంటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలను వివరించిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, ఐక్యరాజ్యసమితి అవార్డు మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో 28రోజులు పాటు జరుగుతున్న ఈ జనసేన జనజాగృతి యాత్ర కు విశేష స్పందన లభిస్తుంది. పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్న మేడ గురుదత్త ప్రసాద్ అహర్నిశలు జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తల సహకారంతో ముందుకు దూసుకెళ్తున్నారు. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన గురుదత్ ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మేడ గురుదత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ రెడ్డి నిరంకుశ విధానాలతో విసిగి వేసారిపోయిన ప్రజలంతా పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని, పవనన్నని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయనే నమ్మకంతో ఉన్నారని, ఆ విషయం ఈ ప్రాంతంలో ఇంటింటికీ తిరుగుతుంటే స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడడం ఖాయమని అన్నారు.

రణస్థలం గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: రణస్థలం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ 3వ వార్షికోత్సవం మరియు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయుడు రాజ్యాంగం ద్వారా ఈ దేశానికి చేసిన మేలును గుర్తు చేసుకోవడం జరిగింది. సాయంత్రం ఆర్.ఎన్.ఎం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమం స్థానికుల సమక్షంలో ఎంతో ఘనంగా జరుపుకోవటం జరిగింది.

పోలిశెట్టి కోటేశ్వరరావు కుటుంబానికి జనసైనికుల ఆర్థిక సహాయం

శతఘ్ని న్యూస్: గుంటూరు: ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో గల జనసైనికులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా జనసేన పార్టీ కోసం ఎంతగానో శ్రమించిన పోలిశెట్టి కోటేశ్వరరావు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబమును పరామర్శించడం జరిగింది. వారికి పార్టీ తోడుగా ఉంటుంది అనడానికి నిదర్శనంగా తడవర్తి కేశవరావు 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. మరియు త్వరలో నుదురుపాడు గ్రామంలో జనసేన దిమ్మెను ఏర్పాటు చేయడం జరుగుతున్నది అని గ్రామస్థులు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శ్లులు తడవర్తి కేశవ, బందనాధం జ్యోతి, పూర్ణ, మండలం కార్యదర్శి అనిత, సత్య, నుదురుపాడు మరియు కండ్రిక జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

ఆక్వా రైతుల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం: జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఆక్వా రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 30.11.2022 బుధవారం ఉదయం 10.00 గంటలకు అమలాపురం గడియార స్తంభం సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్రగా వెళ్లి కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పితాని బాలకృష్ణ ముమ్మిడివరం జనసేన కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ పరిధిలోని 7నియోజకవర్గాల జనసేన పార్టీశ్రేణులు, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు ఆక్వా రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సానబోయిన మల్లిఖార్జునరావు, గోదాశి పుండరీష్, జక్కంశెట్టి పండు, దూడల స్వామి, మాదాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం సిరగం పంచాయతీలో పర్యటన

శతఘ్ని న్యూస్: అరకు నియోజవర్గం: అరకు నియోజకవర్గ కేంద్రం పరిధిలో గల సిరిగం పంచాయతీ హెడ్ క్వార్టర్ లో జనసేన పార్టీ మాజీ ఎంపిటి సాయిబాబా దురియా. అల్లంగి.రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆయా గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు గడప గడపకు తీసుకెళ్ళే భాగంగానూ మరియు క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే ప్రయత్నంగా ఆ యొక్క గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు సకాలంలో హాజరు కాగలరని తెలిపారు.

కళ్యాణదుర్గం మండల కమిటీల ఏర్పాటు, డంపింగ్ యార్డ్ భూముల పరిశీలన

శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు ప్రకారం, ఏటీపీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచన మేరకు కళ్యాణదుర్గం మండల కమిటీలు ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అన్ని మండలాల ఫైనల్ లిస్టు రెడీ చేసి జిల్లా అధ్యక్షులకు అందజేయడం జరుగుతుంది. అలాగే కళ్యాణదుర్గం పట్టణంలో ముదిగల్లు రోడ్డు బైపాస్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళ్యాణదుర్గం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల పక్కన ఉన్న వ్యవసాయ భూములకు పంట నష్టం జరిగే విధంగా ఉంది అని రైతులు వ్యతిరేకించారు. ఈ సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ మద్దతు మాకు కావాలని రైతులు తెలియజేయడం జరిగింది. అందువలన ఆ డంపింగ్ యార్డ్ భూములను పరిశీలించడం జరిగింది. డంపింగ్ యార్డ్ మార్చాలని రైతులు హైకోర్టుని ఆశ్రయించారు. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సందర్భంగా కోర్టు తీర్పు కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. కోర్టు తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చినా కూడా డంపింగ్ యార్డ్ ను మార్చకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు చాలపాడి రమేష్, జనసేన వీర మహిళ షేక్ తార, జనసేన నాయకులు ముక్కన్నా, జాకీర్, కుందుర్పి మంజునాథ్, హర్ష, మహేష్ మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

నిజాం కాలేజ్ లో జనసేన విద్యార్థి విభాగం శ్రేణుల సమావేశం

శతఘ్ని న్యూస్: హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ తరువాత అత్యంత ప్రతిష్టాత్మకమైన నిజాం కాలేజ్ లో జనసేన విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేయడానికి శనివారం నిజాం కాలేజ్ జనసేన విద్యార్థి విభాగ శ్రేణులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మిరియాల హాజరై విద్యార్థి సమస్యలపై పోరాడటానికి జనసేన విద్యార్థి విభాగం ఆవశ్యకతని వివరించారు. జనసేన విద్యార్థి విభాగం బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. త్వరలోనే నిజాం కాలేజ్ కమిటీలను కూడా ప్రకటించడం కూడా జరుగుతుంది అని ప్రకటించారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మొకారల కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మహేష్ పెంటల, ఓయూ ప్రెసిడెంట్ వినోద్, ఓయూ కమిటీ సభ్యులు పొన్నం పవన్, నిజాం కళాశాల విద్యార్థి నాయకులు మోతిలాల్, సాయి రాజ్, లవన్, మహేష్, సందీప్, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్గొండ జనసేన ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి నల్గొండ, భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు లొట్లపల్లి పూర్ణ చందర్ రావు దామరచర్ల మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారత జాతికి వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన సైనికులు సంజయ్ గౌడ్, మౌలానా, గోపి నాయుడు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవవేడుకలు

శతఘ్ని న్యూస్: రాజమండ్రి: 73వ భారత రాజ్యాంగ దినోత్సవవేడుకలు స్థానిక రాజమహేంద్రవరం దానవాయి పేట జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ తరుపున దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చే రూపొందించబడి, 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు. జనసేన పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించినవారిలో తూ.గో.జిల్లా సంయుక్త కార్యదర్శి గెడ్డం నాగరాజు, రాజమండ్రి కర్పొరేషన్ ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు పైడిరాజు, నల్లంశెట్టి వీరబాబు, నగర సంయుక్త కార్యదర్శి కురం అప్పారావు, జన సైనికులు బాసరమణి దుర్గప్రసాద్, కుంది రాము, నంగినశ్రీను, తూట్ట హేమ దుర్గ లు నివాళులర్పించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022



గుంటూరు జనసేన ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న వైసీపీ ప్రభుత్వం
వైసీపీ పాలనలో సామాన్యులకు దక్కని స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు
అంబేద్కర్ ఆశయాలకు అడుగడుగునా తూట్లు పొడుస్తున్న వైసీపీ నేతలు
వైసీపీ అరాచక పాలనకు ప్రజలు ఘోరీ కట్టాల్సిన సమయం ఆసన్నమైంది
జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు: ప్రతీ మనిషికి వ్యక్తిగత స్వేచ్ఛ, రక్షణ విస్తృతమైన ఆర్థిక, సామాజిక హక్కులను కల్పిస్తూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో ఎంతోమంది మేధావుల మేధోమధనం నుంచి కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భారత రాజ్యాంగం రచించబడిందని అయితే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తూ రాష్ట్ర ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా సంగడిగుంటలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలతో పాటూ వెనుకబడిన తరగతుల ప్రజల అభ్యున్నతి కోసం తన జీవిత పర్యంతం శ్రమించిన అంబేద్కర్ ఆశయాలను ఈ వైసీపీ ప్రభుత్వం చిద్రం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు, బీసీలకు, ముస్లిం మైనారిటీలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాసి వారి జీవితాలను చిన్నాభిన్నం చేసిందని దుయ్యబట్టారు. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకి, ప్రభుత్వానికి కరదీపిక లాంటిదని అలాంటి రాజ్యాంగాన్ని అడుగడుగునా ఉల్లంగిస్తూ రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఘోరీ కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కులమతాలకతీతంగా ప్రతీఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా సమగ్ర రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని పుణికిపుచ్చుకొని ముందుకు సాగుతున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రతీఒక్కరూ అండగా నిలవాలని ఆళ్ళ హరి కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గిడుతూరి సత్యం, కోనేటి ప్రసాద్, కోలా అంజి, దొంత నరేష్, శెట్టి శ్రీను, పురాణం కుమార స్వామి, ఇల్లా శేషు, దాసరి రాము, హరీష్, వడ్డె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: హైదరాబాద్: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళులు అర్పించిన జనసేన విద్యార్థి విభాగం. ఈ కార్యక్రమంలో జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మిరియాల, రాష్ట్ర సెక్రెటరీ మొకరాల కృష్ణ, గ్రేటర్ అధ్యక్షులు మహేష్ పెంటల, ఓయూ ప్రెసిడెంట్ వినోద్, ఓయూ కమిటీ సభ్యులు పొన్నం పవన్, నిజాం కళాశాల విద్యార్థి నాయకులు మోతిలాల్, సాయి రాజ్, లవన్, మహేష్, సందీప్, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క చాన్స్ ఇవ్వండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సయ్యద్ నాగుర్ వలి

శతఘ్ని న్యూస్: గుంటూరు: రాష్ట్ర అభివృద్ధికై జనసేనకు ఒక్క చాన్స్ ఇవ్వండి కార్యక్రమానికి శ్రీ కారం చుట్టిన జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీని అధికారం వైపు అడుగులు వేయించడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెంటే ఉండి, అదిష్టానం ఆదేశాలు మేరకు ప్రజల పక్షాన అండగా నిలిచి ప్రతీ సమస్య మీద స్పందించి నకరికల్లు మండలం పార్టీ తరుపున చురుకైన పాత్ర పోషిస్తున్న సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని రాష్ట్ర అభివృద్ధి కై జనసేనకు ఒక్క చాన్స్ ఇవ్వమని అడిగారు. మీడియా తో తదుపరి కార్యాచరణ గురించి మాట్లాడుతూ ఇంటింటా జనసేన పార్టీ కి ఒక్క చాన్స్ కార్యక్రమం నకరికల్లు మండలం లో ప్రతీ గడప గడపకు వెళ్ళి పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు హామీ లతో కూడుకున్న మ్యానిఫెస్టో కరపత్రాలను పంచి, పార్టీ ఆశయాలను ప్రజలకు వివరిస్తామని పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయడమే తమ ధ్యేయమని, పవన్ కళ్యాణ్ అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వర్తిస్తానని చెప్పారు. జన సైనికులు నాయకులు వీర మహిళలతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. నకరికల్లు మండలంలో ప్రతి అక్క చెల్లెమ్మ ఇప్పుడు ఉన్న ప్రభుత్వం చేసే మోసాలు అన్ని తెలుసుకుంటున్నారు. ఈసారి పవన్ కళ్యాణ్ ని చూస్తామని ప్రజలు చెప్తున్నారు అని ఆయన అన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం





2023

2023 నూతన సంవత్సర క్యాలెండరులో మీ వ్యాపార వ్యక్తిగత ప్రకటనల కొరకు సంప్రదించండి

February

Sun	Mon	Tue	Wed	Thu	Fri	Sat
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28				

ప్రకటనల కొరకు సంప్రదించండి
9440176789

2023 నూతన సంవత్సర క్యాలెండరులో మీ వ్యాపార వ్యక్తిగత ప్రకటనల కొరకు సంప్రదించండి

9440176789

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
Google Play App Store

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 27 నవంబర్ 2022



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)





JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam